క్లుప్తంగా

సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళన

పెద్దఅడిశర్లపల్లి : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఎంఐఎస్‌లు, ఎల్‌డీఏలు, మెసెంజర్లు, సీఆర్పీలు, ఐఈఆర్పీలు 12రోజులుగా నిరవదిక దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడంతో శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌లు నెరవేర్చకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్‌లు జహంగీర్, లచ్చిరాం,మెసెంజర్ వెంకటేశ్వర్లు, ఐఈఆర్పీలు ప్రేమ్‌సాగర్, రాందాస్, సీఆర్పీలు లింగయ్య, గోవింద్, రవీందర్, కరుణ తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన అర్జుల కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి శుక్రవారం బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కురాకుల చిన రామయ్య రూ.10వేలను మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, నవీన్, రవి, ఆనంద్, సైదయ్య, గురువయ్య, శ్రీను, కృష్ణ, చంద్రయ్య, అంజి తదితరులు ఉన్నారు.

వినాయక మండపాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు

నిడమనూరు : ఈనెల 18న వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ముందస్తు అనుమతులు పొందాలని ఎస్‌ఐ జీ గోపాల్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. పోలీసులు సూచనలు పాటించాలన్నారు. మండపాల వద్ద , నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా సంబంధిత కమిటీ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉటుందని తెలిపారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని దుబ్బతండాలో బంజారా మహిళా ఎన్‌జీఓ ఫౌండర్ డాక్టర్ ఆనంద్, హరిప్రియ సంయుక్తంగా శుక్రవారం దుబ్బతండాలో ప్రాథమిక పాఠశాలలోని పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు, స్టేషనరీ సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ గోపాల్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, సైదులు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలి

నిడమనూరు: ఈనెల 17న హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. శివమారయ్య, నర్సింగ్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జానారెడ్డి పరామర్శ



తిరుమలగిరి(సాగర్) : రామసైదులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జానారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్‌ఆర్‌ఐ బొరిగోర్ల శ్రీనివాస్ తండ్రి రామసైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి శుక్రవారం కొంపల్లిలోని శ్రీనివాస్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రామసైదులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీకి చెందిన హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, నారాయణగౌడ్, చంద్రశేఖర్, శ్రీధర్‌రెడ్డి, చంద్రకళ ఉన్నారు.

హాలియా : హాలియా పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన చిన్న రాములు ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి శుక్రవారం హాలియాలోని మాజీ సర్పంచ్ రాములు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య క్షేమాలను జానారెడ్డి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు జైవీర్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, నారాయణ గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డికి నివాళి

మాడుగులపల్లి : మండలంలోని ఇందుగుల గ్రామానికి చెందిన బీజేపీ మండల నాయకుడు కట్టా నాగిరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, కార్యవర్గ సభ్యురాలు శ్రీదేవిరెడ్డి తోపాటు ఆ పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహులు నాగిరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు.

అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరిక

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను చూసి ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామానికి చెందిన సుమారు వంద మంది, కామేపల్లి గ్రామానికి చెందిన 80మంది ఆయా పార్టీల కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పేదలను ఆదుకునే విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ అండగా ఉండి న్యాయం చేస్తుందన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, నంద్యాల శ్రీరాంరెడ్డి, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నాయకులు పాలుట్ల బాబయ్య, చిర్ర మల్లయ్య యాదవ్, ఉత్తెర్ల వెంకటేశ్వర్లు, కొనకంచి చంద్రశేఖర్, నిడుగొండ రామచంద్రు, శంకర్ పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి

ప్రభుత్వ పథకాల పనులను నాణ్యతతో చేపట్టే విధంగా క్వాలిటీ కంట్రోల్ అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ నూతన కార్యాలయాన్ని, దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఇంజనీర్స్ డే సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో భారత



క్వాలిటీ కంట్రోల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జెడ్పీటీసీలు ఆంగోతు లలితహతీరాంనాయక్, కుర్ర సేవ్యానాయక్, ఎంపీపీలు నూకల సరళహన్మంతరెడ్డి, నందినిరవితేజ, ధనావత్ బాలాజీనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చయ్య, వైస్ చైర్మన్ వీరకోటిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబునాయక్, నాయకులు ఏడుకొండలు, మట్టపల్లి సైదులుయాదవ్, వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

● సాగర్ ఎమ్మెల్యే భగత్

హాలియా : బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రిపురారం మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ గిరిజన కార్యకర్తలు, మహిళలు ఎమ్మెల్యే భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలోని గిరిజనులకు అన్ని రకాల సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో గిరిజన భవన నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు జిల్లా డైరెక్టర్ మడుపు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రవి, సింగిల్ విండో డైరెక్టర్ సైదానాయక్, బాలునాయక్, కళ్యాణ్, బాలు నాయక్, కాలు, ఇస్రం, సైదులు, తులసీరాం పాల్గొన్నారు.

దోబీ ఘాట్ పనుల పరిశీలన

మున్సిపాలిటీ కేంద్రంలో రూ.2 కోట్ల నిధులతో నిర్మించనున్న దోబీ ఘాట్ నిర్మాణ పనులను శుక్రవారం సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అదే విధంగా మినీ ట్యాంక్ బండ్ పనులను పరిశీలించి



బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

పనులను త్వరితగతిని పూర్తి జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి, పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్ జయశ్రీ, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్ ఉన్నారు.

కొంపల్లి శ్రీనివాస్‌కు పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్‌ఆర్‌ఐ బొరిగోర్ల శ్రీనివాస్, ఆలియాస్ కొంపల్లి శ్రీనివాస్ తండ్రి బొరిగోర్ల రామసైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్ శుక్రవారం కొంపల్లిలోని శ్రీనివాస్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామసైదులు చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.

ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని గొట్టిముక్కల రిజర్వాయర్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. రిజర్వాయర్ పనులు ఇప్పటికే 95శాతం పూర్తయ్యాయని తెలిపారు. రిజర్వాయర్ పనులు పూర్తయితే దేవరకొండ మండలంలో 28వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో పురోగతిలో ఉన్న రిజర్వాయర్లు పూర్తయితే నియోజకవర్గం సస్యశామలం అవుతందన్నారు. అనంతరం రిజర్వాయర్ వద్ద అధికారులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారుపాకల సురేష్‌గౌడ్, పల్లా ప్రవీణ్‌రెడ్డి, చింతపల్లి సుభాష్‌గౌడ్, టీవీఎన్ రెడ్డి, సర్పంచ్ అయ్యన్న, ఎంపీటీసీ సైదమ్మ, బద్యానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

చందంపేట : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం చందంపేట మండలంలోని కోరుట్ల గ్రామంలో రూ.50లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. రూ.20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, ముడుదండ్ల గ్రామంలో మీ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. అంతకుముందు మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.5లక్షలతో నిర్మించిన వంట గదిని ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపిపి నూన్సావత్ పార్వతి, జెడ్పీటీసీ బుజ్జి, ముత్యాల సర్వయ్య, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కవిత అనంతగిరి, మోహన్‌కృష్ణ, కొండల్‌రెడ్డి, శంకర్ రావు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

హాలియా : అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి కోరారు. శుక్రవారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ చైర్మన్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, నాయకులు రాజేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, చిన్న నారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సైదులు, వెంకన్న, పాల్గొన్నారు.

ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సరికాదు

మిర్యాలగూడ టౌన్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం బెదిరించే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టించడం ఏమిటని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జాడీ రాజు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీపీఐ, సీపీఎం, సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రాంమ్మూర్తి, ఏఐటీయూసి డివిజన్ కార్యదర్శి ఎండి సయీద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జిల్లా యాదయ్య, కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య, మెరుగు శ్రీనివాస్, చాంద్, అంగన్‌టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, అరుణ, బి. నాగమణి, రాణి, నిర్మల, సుజాత, రాధాబాయి, ప్రమీల, పద్మ, ధనలక్ష్మి, వనజ, జూలకంటి మల్లేశ్వరీ, కవిత, శ్రీదేవి, రషీదాబేగం ఉన్నారు.



దేవరకొండ : బోనాలతో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీ అధికారులను అడ్డుకున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రెడ్డికాలనీ, బాపూజీ నగర్‌లో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాలకు వద్దకు అధికారులు వచ్చి తాళాలు పగలగొడుతుండగా స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి, స్థానికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సమ్మె చేస్తుంటే అంగన్‌వాడీ కేంద్రాలు పగులగొట్టి ఆర్పీలకు అప్పగించడం ఏంటని ప్రశ్నించారు. అధికారులను అడ్డుకున్నవారిలో దైద శ్యాంసుందర్‌రెడ్డి, ఓరుగంటి శివకుమార్, సతీష్‌నాయక్ ఉన్నారు.



మిర్యాలగూడ టౌన్ : మాట్లాడుతున్న ముదిరెడ్డి నర్సిరెడ్డి

పెద్దవూర : మండలంలోని నాయినవానికుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం తాళాలను శుక్రవారం ఐసీడీఎస్ అధికారులు పగలకొట్టారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పౌష్టికాహారాన్ని సూపర్‌వైజర్లు గౌసియాభేగం, నాగమణి స్వాధీనం చేసుకున్నారు.

కొండమల్లేపల్లి : అంగన్‌వాడీలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంగన్‌వాడీలు బోనాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోట్ల శోభ, విజయలక్ష్మీ, పద్మ,జ్యోతి, రాధిక, కళ్యాణి, నిర్మల, సులోచన, తదితరులున్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

దేవరకొండ : వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో గణేశ్ మండపాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం దేవరకొండ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పోలీసులకు, మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండపాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, నిమజ్జనం చేసే ప్రాంతాల్లో విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నీలా రవికుమార్, నక్క వెంకటేష్ యాదవ్, వనం జగదీశ్వర్, నేతాళ్ల వెంకటేష్, గాజుల రాజేష్, పులిజాల ఆదిత్య, గణేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని హనుమాన్‌పేట వద్ద అద్దంకి–నార్కట్‌పల్లి బైపాస్ బ్రిడ్జి వద్ద సర్వీసు రోడ్డు లో సీసీతో చేపడుతున్న పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. అద్దంకి–నార్కట్‌పల్లి బైపాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సర్వీసు రోడ్డు గుంతలమయంగా మారడంతో సీసీ రోడ్డు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ సాయిలక్ష్మి, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్, నాయకులు సత్యం, ఉబ్బపల్లి మధుసూధన్‌రావు, దుర్గారావు, సంజయ్ తదితరులు ఉన్నారు.

మెగా జాబ్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలి

హాలియా : పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించనున్న మెగా జాబ్ ఫెయిర్‌లో నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మెగా జాబ్ ఫెయిర్ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నియోజకవర్గ నిరుద్యోగ యువత ఉపాధి కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో టాస్క్ వారు ఏర్పాటు చేసే ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 20 ప్రముఖ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెరుపల్లి ముత్యాలు, దోరేపల్లి వెంకటేశ్వర్లు తిరుమలగిరి మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, అనుముల మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, నాయకురాలు లక్ష్మి, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బందిలి పెద్ద సైదులు, చేగొండి కృష్ణయాదవ్, జానకిరాములు, షకీల్, నహీం, బీఆర్‌ఎస్వీ నాయకులు పాల్గొన్నారు.



మెగా జాబ్ ఫెయిర్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

పెద్దవూర : హాలియాలోని లక్ష్మీనర్సింహా గార్డెన్‌లో ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే మెగా జాబ్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మెగా జాబ్ ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవి నాయక్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య, సైదులు, శంకర్, తుల్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన టెట్

మిర్యాలగూడ : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పకడ్బందీ ఏర్పాట్ల నడుమ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. మిర్యాలగూడ పట్టణంలో పేపర్–1 పరీక్షకు 26 కేంద్రాలు, పేపర్–2 పరీక్షకు 23కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పేపర్–1 పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగింది. 6,183 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 4,983 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. పేపర్–1 పరీక్షకు 1200 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. పేపర్–2 పరీక్ష మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ప్రశాంతంగా జరిగింది. పేపర్–2 పరీక్షకు 5,159 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 4,588 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 571 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. మిర్యాలగూడ పట్టణంలోని అన్ని పరీక్షా కేంద్రాలను డీఈఓ బొల్లారం భిక్షపతితో పాటు తహసీల్దార్ హరిబాబు, ఎంఈవో బాలాజీనాయక్, కోటయ్యయాదవ్‌తోపాటు రూట్ ఆఫీసర్లు,ఫ్లయింగ్ స్క్వాడ్‌లు తనిఖీ చేశారు. పట్టణంలోని జ్యోతి ఆసుపత్రి వద్ద గల శ్రేష్ట పరీక్షా కేంద్రం వద్దకు దేవరకొండ ప్రాంతానికి చెందిన కవిత అనే అభ్యర్థిని రెండు నెలల పసిపాపతో పరీక్షకు కేంద్రానికి తరలివచ్చింది. పరీక్షా కేంద్రాల వద్ద గల టిఫిన్స్ సెంటర్లు, జనరల్ స్టోర్లు కిటకిటలాడాయి.



దేవరకొండ : బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం వద్ద టెట్ అభ్యర్థులు

దేవరకొండ : దేవరకొండలో టెట్ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలో అధికారులు మొత్తం 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9:30నుండి మధ్యాహ్నం 12వరకు నిర్వహించిన మొదటి పేపర్‌కు 1950మంది హాజరు కాగా, మధ్యాహ్నం 2:30నుండి 5వరకు జరిగిన రెండో పేపర్‌కు 2280 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144సెక్షన్‌ను అమలులో ఉంది.

యాదవుల మధ్య చిచ్చుపెడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వేములపల్లి : రెండో విడత గొర్రెల పంపిణీలో బీఆర్‌ఎస్ నాయకులు యాదవుల మధ్య చిచ్చు పెడుతున్నారని సీపీఎం నాయకులు రొండి శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం యాదవులతో కలిసి ఆయన నల్లగొండలో జేడీఏకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సొసైటీలతో సంబంధం లేకుండా బీఆర్‌ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికే గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తామని అధికార పార్టీ నాయకులు చెబుతున్నారన్నారు. ఇంతా జరుగుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రాజకీయ నాయకులు జోక్యం లేకుండా అర్హులైన ప్రతి యాదవుడికి రెండో విడత గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలని కోరారు.



నల్లగొండలో జేడీఏకు వినతిపత్రం అందజేస్తున్న యాదవ సంఘం నాయకులు

ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బారి సైదులు, పోలెబోయిన యాదగిరి, మామిడి అర్జున్, బారి పాండు, ఆంజనేయులు, నాగయ్య, మల్లేష్, సీలమ్మ, తిరుపతమ్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత దూరం



విద్యార్థినులకు పౌష్టికాహారం ఆవశ్యకతను వివరిస్తున్న సీడీపీఓ చంద్రకళ

మాడుగులపల్లి: పౌష్టికాహారంతో రక్తహీనత దూరమవుతుందని సీడీపీఓ చంద్రకళ అన్నారు. మండలంలోని కుక్కడం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినులకు శుక్రవారం పౌష్టికాహారం ఆవశ్యకతపై ఆమె అవగాహన కల్పించారు. విద్యార్థినులు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. నిత్యం ఆహారంగా చిరుధాన్యాలు, పండ్లు, పప్పు దినుసులు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉన్నవారు బెల్లం, పల్లీలు, నువ్వులు, డ్రైఫ్రూట్స్, పాలకూర, కరివేపాకు, తోటకూర, మునగాకు, బచ్చలకూర అధికంగా తినాలని సూచించారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, ఉన్నతంగా చదివి ఆదర్శంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ వసంతకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రజిని, నాగమణి, సునీత, పాఠశాల ఉపాధ్యాయినులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజించాలి

హాలియా : గణేష్ నవరాత్రి ఉత్సవాలకు మట్టి గణపతులనే పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవెల్లి నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలోని స్వయంభూ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మట్టి గణపతి ప్రతిమలను ప్రజలకు ఉచితంగా ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి శ్రీరాములు, నాయకులు అక్బర్, ఎస్‌వీఎస్ యూత్ సభ్యులు వసంత్‌కుమార్, చరణ్ యాదవ్, ఉదయ్, నాని, జ్యోతి పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : వినాయక చవితిని పురస్కరించుకొని నందికొండ మున్సిపాలిటీ పైలాన్‌కాలనీలోని 12వ వార్డులో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి వినాయకుడి మట్టి విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది అర్చన,వార్డు అధికారులు బాలాజీ, సంధ్య, కళ్యాణి, మేశ్యానాయక్, శ్రీనివాస్, చెన్నమల్లు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన పట్టణ ప్రజలకు మట్టి వినాయకుడి ప్రతిమలను పంపిణీ చేసి మాట్లాడారు. ఆనందోత్సాహాల నడుమ గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయకుడి మండపాల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్‌అలీ, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు కొండ్ర మల్లీశ్వరి, గాజుల మురళి, పులిజాల ఆదిత్య, సభ్యులు పాల్గొన్నారు.



దేవరకొండ : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మాడుగులపల్లి : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ నరేష్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఉత్సవ కమిటీలు మండపం ఏర్పాటుకు పంచాయతీతోపాటు పోలీసులు, విద్యుత్, అగ్నిమాపకశాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని తెలిపారు. భద్రతా దృష్ట్యా మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

అడవిదేవులపల్లి : ప్రశాంతమైన వాతవరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఎస్‌ఐ హరిబాబు కోరారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసే వినాయక చవితి ఉత్సవాలను మండపాలు, విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ స్టేషన్ తప్పని సరిగా సమాచారం అందించాలన్నారు. అందుకు గాను ఆన్‌లైన్‌లో తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

బహుజన సింహగర్జన సభను జయప్రదం చేయాలి

హాలియా : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న హాలియా పట్టణంలో నిర్వహించనున్న బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి భీం ప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమల్ల వెంకటేష్ పిలుపునిచ్చారు. బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు చేపట్టిన బహుజన చైతన్య సైకిల్ యాత్రను శుక్రవారం వారు జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాల వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బత్తు ప్రసాద్, వెంకటేశ్వర్లు, బైరాగి విజయ, మధు, ముత్యాలు, రమేష్, సత్యనారాయణ, రాజు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

దేవరకొండ : ఈనెల 18నుంచి 22వరకు నిర్వహించే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్)రాష్ట్ర అధికార ప్రతినిధి గుద్దేటి సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరామదాసు వెంకటాచారిలు కోరారు. శుక్రవారం దేవరకొండలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోతెం సహదేవుడు అధ్యక్షతన చేపట్టిన రిలే దీక్షకు మద్దతుగా వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జున, నాయకులు గోపాల్, నాగరాజు, రామేశ్వరి, పాల్గొన్నారు.